ప్రియ పాఠకులారా!

ఈ పుస్తకం మీ ఆధ్యాత్మిక జీవితాలకు ఎంతవరకు ఉపయోగకరంగా ఉంది?

దీని పట్ల మీ అభిప్రాయాన్ని తెలియజేయండి!

మా తదుపరి పుస్తక ప్రచురణల కొరకు ప్రార్థించండి.

ప్రతుల కొరకు మా చిరునామాకు వ్రాయండి.


**బ్రదర్ అనిల్‌కుమార్ అద్దేపల్లి**

**ఫెయిత్ వే కమ్యూనిటి ఔట్‌రీచ్ మిషన్ ఇండియా**

**డోర్ నెం. 7-97 సి, కాజీపాలెం**

ఇ మెయిల్ : zionfaith6@gmail.com




***1* కొరింథీయులకు వ్రాసిన పత్రిక *2:12,13* లో**
**యీ విధంగా వ్రాయబడి వుంది**

"దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలుసుకొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్యుడు నేర్పు మాటలతో కాక ఆత్మ సంబంధమైన సంగతులను **ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు,**

పుస్తకము నందలి ఈ గుర్తు, మనము అర్థము చేసుకొనుటకు దేవుడు మనకిచ్చిన 'ఆత్మ సంబంధమైన విషయము'ను గూర్చి పోలిక చూపుతుంది.

# రచయిత నుండి

ఈ చిన్ని పుస్తకము అనేక వ్యాసముల నుండి సేకరించిన విషయములు, వ్యభిచారిణికి మరియు ఒక వధువుక మధ్యగల తేడాను వర్ణిస్తుంది. అందువలన వ్యభిచరించు సంఘమనగా నేమో తెలుసుకొన వచ్చును. ఈ వ్యాసాలలో కొన్ని పునరుక్తము కాబడినవి, ఎందుకంటే ప్రతి వ్యాసము అందలి విషయానికి సంబంధించి ఒంటరిగా యుండులాగున వ్రాయబడినవి. ఈ వ్యాసాలను మీరు చదువుచుండగా పరిశుద్ధాత్మ మీ కొరకు ఒక వర్ణన యివ్వగలదు.

**రాయ్ సాజెక్**

# సూచిక


| | | |
|---|---|---|
| సీనాయి పర్వతమును నేను చూసాను | ..... | పేజీ -1 |
| భూమియొక్క చట్టము లేక చట్రము నేను చూసాను | ..... | పేజీ -4 |
| సీనాయి పర్వతము (సీయెను), ధర్మశాస్త్రము | ..... | పేజీ -5 |
| సిద్ధాంతమును నమ్మిన విశ్వాసులు చేయునదంతా వారు | | |
| చేయబోవు దానికి విరుద్ధమైనది! | ..... | పేజీ -7 |
| (సిద్ధాంతకర్తల నుండి) ఏదైతే వచ్చునో దానితో, | | |
| దాని ద్వారా జీవించలేరు అయితే...? | ..... | పేజీ -13 |
| ఇష్టపడునట్లు శుద్ధిచేయుట- ఉన్నది ఉన్నట్లు ఖచ్చితంగా | | |
| ముందుగా తెలిసికొనుట- ఆశించిన భద్రత (రక్షణ) | ..... | పేజీ -22 |
| సీయోను | ..... | పేజీ -22 |



ఈ పుస్తకం కాపీ రైటు హక్కులు రాయ్ సాజెక్ వి,
కానీ యీ పుస్తకము నుండి సంగ్రహించి వ్యాప్తి చేయవచ్చును.







## “నేను సీయోను పర్వతమును చూసాను”

**దేవుడు తన ప్రజలైనవారిని సీయోను పర్వతమునకు రావలెనని కోరుకున్నాడు!**

కొన్ని సంవత్సరముల నుండి ప్రభువు నాకు రక్షణలను గూర్చి బోధించుచున్నాడు. ఆయన నాకు సీయోను పర్వతమును గూర్చి ఒక దర్శనము అనుగ్రహించెను. ఈ దర్శనములో ఒక వెండి ప్రహరీ గోడ దేవుని పిల్లలైన వారిని ఆ పర్వతముపై ప్రత్యేక పరచి, సాతాను వాడి అనుచరులైన సమూహమును వేరుగా ఆ గోడ అవతల వుంచెను. సాతాను అనుచరులైన సమూహమును వేరుగా ఆ గోడ అవతల వుంచెను. సాతాను అనుచరులైన వారిలో బలమైనవారు 5గురు లేక ఆరుగురు ఆ గోడ దగ్గరగా వచ్చిరి, వారు చూచుటకు చాలామందిగా వున్నారు. వారు ఆ గోడకు దగ్గరగా అంచువరకు వస్తున్నారు కానీ దానిని దాటుట లేదు. దేవుని ప్రజలు వారి నుండి భద్రపర్చబడ్డారు.

మనందరికి తెలుసు వెండి విమోచనకు శుద్ధిచేయుటకు గుర్తుగా వున్నదని. కాబట్టి మనం ఈ రీతిగా ప్రత్యేకపర్చబడి రక్షణ పొందినవారి జీవితాలలో ఫలితం ఎలా వుంటుందో మనం చూస్తాము. పదండి వారు సీయోను పర్వతము పైకి వెళ్ళెదరు. వారు నా ఎడమ చేతి వైపుగా కదులుతూ ఎక్కుచున్నారు. వారు శరీరధారుల వలే సహజముగా వెలా నడుస్తారో అలా పర్వతము పైన కూడా వెళ్తున్నారు. నేను నా హృదయములో నమ్మను ఆ రీతిగా పైకి ఎక్కుచూ వున్న విధానాన్ని, రక్షణ వలయముగా వున్న గోడను చూచి వారు సీనాయి పర్వతము వచ్చువరకు ఎక్కుచున్నారు, ఈ రీతిగా ప్రభువు మనమందరం ఆయన పర్వతమును చేరాలని కోరుచున్నాడు. ఈ సీయోను పర్వతము చాలా వాటికి సాదృశ్యముగా వున్నది, ధర్మశాస్త్రమునకు, ఆయన శాసనములకు మొదలగు వాటికి.

## దేవుడు సిద్ధాంతములను నమ్ము విశ్వాసులకు నీరు లేని స్థితిని గూర్చి బయల్పర్చెను!

దేవుడు ఎప్పుడైతే ఈ దర్శనము నాకిచ్చెనో దానినంతటిని వ్రాయమని చెప్పెను, పరిశుద్ధాత్ముడు దీనిని గూర్చిన దృశ్యాలు ఒక దాని తర్వాత ఒకటి వరుసగా నాకు చూపించెను కాబట్టి నేను త్వరగా వస్తున్నాను అన్న మాటను గూర్చిన సంఘటన ఇందు పెద్ద పాత్రగలదిగా వుంది, అది సిద్ధాంతపరమైన విశ్వాసులకు కూడా. ఈ చిత్రములు వారి గురించి మాట్లాడతాయి.

**అక్టోబరు 5, 2006వ సం॥న :** మొదటి దృశ్యము భూమికి అడ్డముగా సంఘము అనే పదము గల నీటి భావిని చూస్తువున్నాను, సిద్ధాంత పరమైన విశ్వాసి రంధ్రము వేయచూ వున్నాడు. అది అంత లోతుగా ఏమీ కాదు ఎందుకంటే ఒక మంచి తేటయైన నీలిరంగు నీటి ఊట ఆ భావిలో కనిపించెను.



**తరువాత దృశ్యములో** నేను ఆ సిద్ధాంత కర్త ఇంటివైపు ఒక కొండ పైకి నడువసాగాను ఆ ఇల్లు అందమైన ఇటుకలతో కట్టబడి వుంది, దేవుడు దానిలో నివసించు విశ్వాసులను ప్రేమించెను.

ఆ ఇంటి ముందు పెద్దగోడ ముఖద్వారము వరకు మూడు అడుగుల ఎత్తుగా ఇటుకలతో కట్టబడి వుంది. అది ఎంతో ఆకర్షణీయముగా చాలా భద్రముగా చూడబడుతుంది. నేను ఈచిన్న గోడ బయటివైపు చూచినప్పుడు ఇలా అనిపించింది. “ఆ ఇల్లు ఖచ్చితంగా నీటిని భద్రపర్చుకుని లేక కలిగివుంటుంది అని”. నేను ఆ గోడకు సమీపముగా వెళ్ళే కొద్ది నేను అవతలకు చూడసాగాను, అప్పుడు నేను లోపల వేరొక వైపునకు వేళ్ళ మరియొక గోడ చూచితిని. అది చూడటానికి బాగుంది కానీ అది అంతా ఒక అలంకరణగా వుంది. “అది ఏమియూ సేవచేయదు”. అటు తరువాత నేను ఇంటిలోనికి వెళ్ళి మధ్య గదిలోనికి వెళ్ళాను. అది చాలా విశాలమైన గది ఆకస్మాత్తుగా ఆ దర్శనములో, ఆ గది మధ్యలో ఏమి జరిగిద్దో అని చూసాను. అది గుండ్రముగా వున్న గోడ, అది కూడా ఇంటికి, ప్రహరీకి ఏలాంటి రాళ్ళనైతే వాడారో అలాంటి రాళ్ళతోనే కట్టబడెను. ఆ గోడ మూడు అడుగుల కంటే పొడవైనది కనీసం 50-60 అడుగుల చుట్టుకొలత (నడిమి కొలత) వుంటుంది, దాని నిండా నీలిరంగుమయముగా నీరు వుంది. నాకు తెలుసు ఈ నీరు ఇంటిలో వున్న అందరికి అవసరము వారు జీవించుటకు అక్కడ అని, ఆ వచ్చేవాటితో జీవించుట లేదువారు. ఆ నీరు ఏమైయుందో తెలుసుకోవాలి. నేను ఉత్తరము వైపు తిరిగి ఏదో మాట్లాడాను.



ఈ దృశ్యములో గుండ్రముగా వున్న నీరు అచ్చము సిద్ధాంతపరమైన విశ్వాసి బావిలో నీటి వలెనే వున్నవి వాటిని పొందవలెనని తోలుచున్నాడు కాని పొందలేకపోయెను. దేవుడు ఇక్కడ మనతో సంభాషిస్తూ మనము వినునట్లుగా ఆయన హృదయముతో వుండాలి అంటున్నాడు, మనము అవసరమైనంత లోతుగా వెళ్ళాలి అంటున్నాడు. మనము ఈ రీతిగా చేసి దానిని పొందగలము, ఇది కేవమలు ‘పరిశుద్ధాత్మ కార్యములు’ ద్వారా మాత్రమే జరుగును, ఆ రీతిగా అక్షరం వెంబడి అక్షరం, వరుస వెంబడి వరుస, ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ, సూత్రము వెంబడి సూత్రము తెలుసుకొనగలము. లోతుకు వెళ్ళే కొలదీ క్రొత్త క్రొత్త విషయములు బయల్పడును, కానీ అర్థం చేసుకోవలసిన దృశ్యము. ఈ దృశ్యములో బయల్పర్చబడినది, నాకు తెలుసు సిద్ధాంతములను నమ్మిన విశ్వాసి యొక్క ఇంటిలో ప్రవహించవలసిన నీరు ఏదో, అది తెలియజేయబడింది కూడా వారు ఆ రీతిగా చేయరాలేదు అంటే ఈ నీరు లేకుండా జీవించుచున్నారు వారు నీరు దొరుకునంతగా, నీటి వరకు చేరునంతగా తోలువలేదు. చూచుటకు ఇల్లు చాలా బాగుంది కానీ దేవుని ఆత్మ బయల్పర్చిందేమనగా ప్రాముఖ్యమైనది లేదు, వారు నేరుగా భూమి మీద నుండి వచ్చు వాటితో వారిని వారు పోషించుకుంటున్నారు.

**మూడవ దృశ్యము అక్టోబరు 7, 2006వ సం॥న.**

నేను ఉత్సాహము అనే గదిలో నడుస్తూవున్నాను, సిద్ధాంతములను నమ్మిన విశ్వాసులు నా ఎదురుగా కూర్చుని వున్నారు కుర్చీలలో, వారు దేవుని కొరకైన అగ్ని పై ఆనందిస్తున్నారు, మరియు వారిని నేను ఈ రీతిగా అడిగాను మీకు తెలిస్తే ఏ విధంగా చేయవలెనో ఆ రీతిగా చేస్తారు. వారిలో ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంతో వారి కుడిచేయి పైకెత్తి ఈ రీతిగా చెప్పారు. “అలాగే మాకు తెలుసు అది ఎలా చేయాలో”. నాకు తెలుసు వారికి వాస్తవము తెలియదని. వారు విరుద్ధమైనది చేయుచూ వారు ఏమి చేయవలెనో ఎరుగక వున్నారు.

ఈ దృశ్యము తెలిపేది ఏమంటే ఈ ఉత్సాహవంతులైన విశ్వాసులకు ఆధారం లేదు వారు ఒక భాగము గురించి ఆ భాగం ఏమి తెలియజేస్తుందో గ్రహించక తెలియ జెప్పవలసినది కాక దానికి విరుద్ధమైనది చెప్పెదరు, చేసెదరు. వారికి అవసరమైన నీరు లేకుండా వారున్నారు, ఈ విషయం మొదటి రెండు చిత్రములు తెలియజేసినవి.

## చెడ్డ కార్యముల ద్వారా వచ్చు మాలిన్యము గురించి.... యేసుక్రీస్తు చెప్పాడు...

ఒక కారణము కన్నా, ఇది చాలా ప్రాముఖ్యమైనది. సంఘము మూడు విషయములు అర్థం చేసుకోవాలి, వారి నుండి విడిపించ బడవలెను, మాలిన్యము లేకుండా తన్ను తాను కాపాడు కొనవలెను. (ఆ మూడు విషయములు, ఏమనగా రక్షణ మార్గములు, దశమాంశములు, పరిశుద్ధాత్ముడు ఎలా బోధిస్తాడు ఎలా నడిపిస్తాడు అనేవి) ఇది మనకు ఎప్పుడూ గ్రహింపునిచ్చి మనం సక్రమమైన మార్గములో దేవుని కార్యాలు విస్తరింపచేయవచ్చు. మనలను మనం ఈ పాపపు మరకల నుండి తప్పించుకొనుటకు ఒక కారణం మనం బ్రతుకుటయే, ఈ భాగములో పరిశుద్ధాత్ముడు తెలియజేసిన విధానం ద్వారా.

ఈ మధ్య నాకొక (డి.వి.డి) రికార్డు వచ్చినది దానిలో ఈ విధంగా వుంది. ప్రియమైన రామ్ గార్కి మీకు తెలుసా ఒక నెలరోజుల క్రితం నేను మీ(డి.వి.డి) చూసాను, ఒక రోజు రాత్రి మాములుగా నేను ఒక కల కన్నాను. నేను యేసును చూసాను. ఆయన ఒక తెల్లటి నిలువుటంగీ ధరించుకొనుట, వాటిపై అక్కడక్కడ మరకలుండట నాకు కనబడెను. ఆయన మన పనులన్నిటిని రెండంచులు గల ఖడ్గముతో కొలుస్తున్నాడు. ఆయన ఎక్కడికి వెళ్ళినా నిరుత్సాహపడుతున్నాడు.

నా వంతు వచ్చింది, నేను బాగా ధైర్యంగా నమ్మి బయటకు తీసి నా కార్యములపై పెట్టెను నేను కొద్దిపాటి పునాదిపై కట్టాను. ఆయన మనస్థాపం చెందినవాడై సంఘముతో వున్న అవిధేయత నాకు కనుపర్చెను. నేను నాతల వంచుకున్నాను, ఆయన నాతో మాలీన్యం గురించి చెప్పాడు.

నేను ఆయన ధరించిన తెల్లటి అంగీపై వున్న మరకలు గమనించాను. అవి క్రీస్తు శరీరమైన విశ్వాసులు చేసిన తప్పుడు పనులే. తరువాత ఆయన నన్ను బయటకు తీసుకు

వచ్చి నా పనులను నన్ను ఏదో ఒక విధమైన వస్త్రము వంటిదానితో కప్పి నీవు వెళ్ళి నా సహోదరులకు చెప్పు అని అడిగెను. అప్పటి నుండి నా హృదయము మండుచున్నది.

సీయోను ఆమోసు దకోప్ (నైజీరియా) పైన ఉదహరించిన సాక్ష్యములో విషయమేమంటే, నేను యేసుప్రభువును చూసాను ఆయన ప్రజల నాయకులపై ఎంతో కోపపడ్డాడు ఎందుకంటే వారిలో ప్రారంభంలోనే వున్న కళంకమును చూచి, ఇది ఆహ్లాదకరమైన విషయమేమి కాదు అనుభవంతో చెప్పుటకు. ఈ సీయోను ఆమోస్‌గారి రచన కూడా మిమ్ములను ఉత్తేజపర్చకపోతే “మనం ఎలా ముదుతు, కళంకములు తీసివేసుకొనగలము అర్థం చేసుకోవాలి” నేననుకుంటున్నాను ఇందులో కొంత విషయమైనా మంచిదని.

**ప్రకటన 19 అధ్యాయములో తెల్లని గుఱ్ఱము**

**నవంబరు 3,2006** స్తుతి కీర్తనలు పాడుచుండగా ఆ శబ్ధము వినిపించెను, నేను ప్రకటన 19వ అధ్యాయములో వున్న తెల్లని గుఱ్ఱమును మరలా చూసాను. ఆ గుఱ్ఱమునకు ఎడమవైపున క్రింది భాగములో రెండంచులు గల ఖడ్గము వెండితో చేయబడి యుండుట నేను చూసాను. ఆ ఖడ్గము దేవుని వాక్యమే, దాని అర్థం ఏమిటి ఎప్పుడు ఆయన మాట్లాడాడు, ఆ వెండి పరిశుద్ధులను శుద్ధి చేయుటకు సాదృశ్యమైయున్నది. ఈ దృశ్యము, ఆ దర్శనము రెండూ కూడా సీయోన్ డొకాఫ్‌కు బయల్పర్చిన సంఘమునకు జరుగుతున్న తీర్పు ఇక్కడ కనిపించుచున్నది.



ఆమె తనకు సంభవించు తీర్పు పొందుకున్న మరియు దేవుని దృష్టికి వ్యతిరేకమైన సాతాను చెడ్డకార్యముల ద్వారా వచ్చు మచ్చల నుండి తన ప్రవర్తన మార్చుకున్నదా? తీర్పు అనేది తెల్లని గుఱ్ఱమును గూర్చిన చిత్రమును పోలివున్నది ఈ రకమైన సాదృశ్యము మనకున్నది.

మనము తప్పక మేల్కొల్పబడవలెను మనము సరియైన మార్గములో వ్రాయబడిన ప్రకారము సీయోను పర్వతముపైకి వరుడైన క్రీస్తును పెండ్లాడిన వధువు సంఘము ఏరకముగా సరిమైన మార్గమును అనుసరించి దేవుని చేత నియమించబడినవారై యున్నారో ఆ రీతిగా వుండాలి. ఒక వ్యక్తి ఎవరైతే క్రీస్తు వధువు సంఘములో వుండడో అతడు చేయునదంతయూ చెప్పబడిన మూడు రకాలైన కళంకములలో వున్నట్లే. వారు తప్పుడు మార్గములను అనుసరించువారై యుండి తప్పుడు పనులు జరిగించుదురు. ఇది తీర్పుకు సంబంధించినది క్రీస్తు భూమిపై ఉన్నప్పుడు ఎలా ఏమి జరిగించాడో అది న్యాయమైన విషయం నేను చాలామందిని వ్యక్తిగతంగా దేవునిలో కొనసాగే



వారిని కొంతమంది వ్యక్తిగత సేవకులను చూసాను, వారు ఈ మూడు రకాలైన మలినములలో వున్నవారై వాటిని అంతగా లక్ష్యపెట్టనివారై అలానే తెలియకుండానే సేవలో కొనసాగుతున్నారు. యేసు నాతో ఏమి చెప్పెనంటే నీవు వెళ్ళి వధువు సంఘమును గూర్చి క్రైస్తవులకు తెలియజెప్పు అన్నాడు. తెలియజెప్పుట అనేది విరుద్ధమైన వారికి అంటే ‘ఎక్కువగా మనస్సు పెట్టి ఆలోచించిన వారికి’ చెప్పమని అర్థం. వెలుగు ప్రకాశింపజేయుట అంటే వారియందుండిన మరకలు కనిపించునట్లు వాటిలో నుండి వారు బయటపడునట్లు. గుర్తుంచుకోండి, ఒక ఆడమనిషి ప్రవక్తిన వధువు వలే వుండాలా లేక వ్యభిచారి వలే ఆమె క్రియలచేత తెలుపబడునదై వుండాలా, ఈ (ఇద్దరి) రెంటి మధ్య తేడా గమనించాలి.

## నేను భూమియొక్క చట్రము చూసాను

హెబ్రీ 11:3

ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు, అందును బట్టి దృశ్యమైనది కనబడెదు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసము చేత గ్రహించు కొనుచున్నాము.



సంవత్సరముల క్రితం పరిశుద్ధాత్ముడు భూమియొక్క చట్టము గురించి నాకు కనపర్చెను. అది ఏమియూ లేని రీతిగా ఒట్టిదిగా వున్నది. లేఖనములను మనము చూస్తున్నప్పుడు చాలా మేల్కొల్పబడ్డాను, వాస్తవం గ్రహించాను ఏమంటే ఆ చట్రమును నేను దేవుని వాక్యములో చూసాను. నేను ఈరీతిగా చెప్పాను. ‘నీవు గనుక చట్రమును అనుసరించి నడిచినట్లయితే నీవు పడిపోవు’ ఇది నాకు మొదటి చూచన సీయోను పర్వతము పైన జరిగిన దానికంతటికి. మనము దేవుని ఉద్దేశ్యప్రకారము నడచినట్లయితే అప్పుడు మనము జీవము పొందుతాము. లేనియెడల మానవ పద్ధతులు అవలంభించి వాటి ఫలితమైన మరణము, వేదనలు అనుభవిస్తాము. దేనిని ఎన్నుకొనవలెనలో ఆ నిర్ణయం మనకే వదిలివేసెను చట్రము ప్రకారం నడువవలెనా లేక మన ఇష్టము చొప్పున నడువవలెనా. నిర్ణయము నీకే.

ద్వితీ 30:19,20

నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీ యెదుటను ఉంచి, భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా పిలుచుచున్నాను., కాబట్టి నీవును నీ సంతానమును బ్రతుకనట్లు జీవమును కోరుకొనుడి.

దేవుని వాక్యము ఖచ్చితమైనది, మనము దానిని మార్చలేము ఒక తప్పుడు సిద్ధాంతము ద్వారా అది మారదు. సీనాయి పర్వతముపై అది మార్పులేనిది అని వ్రాయబడి వుంది. అక్కడ భౌతిక సంబంధమైన ధర్మశాస్త్రము భూమిపై అనుగ్రహింపబడెను కానీ అవి కంటికి కనిపించవు. వీటిని దేవుడు భూమిపై అనుగ్రహించుట వల్ల మనము లాభము పొందాము. దేవుని రాజ్యము నాల్గవ కోణములో వుంది, మన చుట్టూ వున్నదంతా అగోచరముగా వుంది. ఆయన రాజ్యమునకు చట్టములు

కలవు అవి ఎలా మనము నడువవలెనో తెల్పును అంతమాత్రమే కాకుండా ఆయన రాజ్యమును గూర్చిన మేలులన్నియూ మనం పొందునట్లు చేయును.

నీవు ఎక్కడ నివసిస్తున్నావో అక్కడ ఆ దేశపు చట్టములను అనుసరించి నీవు జీవించాలి. అలాగే నీవు సీయోను పర్వతముపై నివసించాలంటే ఆ పర్వతముపై నున్న చట్టమును అనుసరించి జీవించాలి. సీనాయి పర్వతము మీద నడుచుట (దర్శనంలో) అనేది భూమిపై చట్రములో మనము నడిచినట్లే. మరియొక చిత్రము కూడా అదే విషయమును చూపిస్తుంది. కళంకము లేని వధువు సీనాయి పర్వతముపై నడుస్తున్నది, అది లేఖనములలో చెప్పబడిన ఒక పట్టణమును గుర్తుచేస్తున్నది. ఒకటే అదే గుర్తు, మనము కూడా ఆ దృశ్యమును చూడవలసిన వారమైయున్నాము.

కీర్తనలు 48:2– ఉత్తరదిక్కున మహారాజు పట్టణమైన సీయోను పర్వతము రమ్యమైన ఎత్తుగల చోట నుంచబడి సర్వభూమికి సంతోషకరముగా ఉన్నది.

ప్రపంచములు దేవుని మాట వలన కలిగినవి మనం గుర్తుంచుకోవాలి. అలాగే ధర్మశాస్త్రము కూడ ఆయన మాటలోనే వున్నది అని గమనించాలి, అవి చట్రమైన ఈ భూమిపై సీయోను పర్వతంపై అనుగ్రహించబడెనని గుర్తుంచుకోవాలి. ఈ విషయములను యేసుప్రభువే స్వయంగా ఆయన పెదవులతో పలికెను, నేను ధర్మశాస్త్రమును నెరవేర్చుటకే వచ్చియున్నాను, దానిని ఎత్తివేయుటకు రాలేదు అని.

## సీనాయి పర్వతము, ధర్మశాస్త్రము

**ధర్మశాస్త్రములో ఉన్న సమర్పణ**
**ధర్మశాస్త్రము చేయలేని కార్యము**
**వీటి గురించి అర్థం చేసుకొనుట కొంతవరకు మంచిదే.**

సీనాయి పర్వతము దేవుడు తన పది ఆజ్ఞలు అనుగ్రహించిన స్థలము.

మీకా 4:2

కాబట్టి ఆకాలమున అన్యజనులనేకులు వచ్చి సీయోనులో నుండి ధర్మశాస్త్రమును, యెరుషలేములో నుండి యెహోవా వాక్కును బయలు వెళ్ళును. యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్ళుదము రండి, ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును. మనము ఆయన త్రోవలలో నడుచుకొందము అని చెప్పుకొందురు.

కీర్తనలు 125:1

యెహోవాయందు నమ్మిక యుంచువారు కదలక నిత్యము నిలుచు సీయోను కొండవలె నుందురు.




ఈ రెంటియొక్క సారాంశము దేవుని ధర్మశాస్త్రము ఎప్పటికీ అలాగే వుండును అని తెలియజేయుచున్నవి. దీని అర్థము సీనాయి పర్వతము ఏమి తెలియజేస్తుందో నూతన నిబంధనలో అలానే పాతనిబంధనలో గమనించాలి.

**కొంత అవగాహన**

కొన్ని సంవత్సరముల క్రితం పరిశుద్ధాత్ముడు కొందరు క్రైస్తవులు నిలిచియుండుటయు వారి నీడలు కనిపించుట నాకు చూపించెను. అప్పుడు ఇలా చెప్పాను “భవిష్యత్‌లో మీరు చూడగగలిగితే ధర్మశాస్త్రము క్రైస్తవుల నీడవలే నెరవేర్చబడును” నీడలు నిజరూపములైన మనుష్యులు ఏ రకముగా వుంటే అలానే దూరము నున్న నీడలు కనిపిస్తాయి. కాబట్టి భవిష్యత్తులో క్రైస్తవులైనవారి కార్యములలో దేవుని ధర్మశాస్త్రము నెరవేర్చబడి, దేవుడు ఆనందించునట్లు మనము చూస్తాము.

హెబ్రీ 10:1

ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువుల నిజస్వరూపము గలిది కాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడునూ సంపూర్ణ సిద్ధి కలుగజేయనేరవు.

ఇందులో మనం గమనిస్తే ధర్మశాస్త్రం ‘మేలులఛాయ’ నిజస్వరూపం కాదు! అలాగే ఒకటవ దృశ్యములో చూస్తే, నీడలు స్పష్టమైన రూపమును ఇయ్యలేవు అది భవిష్యత్ క్రైస్తవుల జీవితాలలో నెరవేరును. కానీ మేలుల ఛాయ మనకు తెలుసు, మరియు భవిష్యత్తులో క్రైస్తవులలో చూస్తాము. మనం ధర్మశాస్త్రం వారి జీవితాలలో నీడవలే ఎలా నెరవేరునో తప్పక చూచెదము.

**మంచికార్యం, మేలులు**

యేసుప్రభువు ఆయన జీవితములో ప్రేమ ద్వారా ధర్మశాస్త్రమును ఎలా నెరవేర్చెనో మనకు తెలుసు, కేవలము అక్షరమునకు మాత్రములేక అవసరమునకు మాత్రము కాక. అక్కడ అవసరమును ప్రేమతో తీర్చెను లేక జరిగించెను. ఆయన సిలువ కెక్కెను కారణం దానిని నెరవేర్చుటకే, ప్రవక్తల వచనములను నెరవేర్చుటకే కానీ ఆయన ప్రేమతో దానిని నెరవేర్చెను. అక్షరము చంపును కానీ ఆత్మ జీవింపజేయును అన్నది కనుపర్చెను. వాస్తవముగా మనము ఆయన హృదయము మనస్సు కలవారమై ఈ లోకములో పరిశుద్ధాత్మ కార్యములను మన జీవితాలలో గమనిస్తూ ఒక ప్రత్యేకమైన మార్గములో ప్రేమను కనుబరుస్తూ, దానిని పంచువారమై ఆయన నీతిని నెరవేర్చువారమై యున్నాము. ప్రభువు యొద్ద నుండి దేవుని ప్రేమ ఎలా విస్తరించి ప్రజల యొద్దకు వెళ్ళెనో ఆయన మన గురించి ఏ రకముగా ఉద్దేసించెనో అది నెరవేర్చిన విధానం కల్గివుండాలి. ఎందుకంటే మనము ప్రభువు తన ప్రేమయందు మనుష్యులను ఏ రీతిగా ప్రతిష్ఠించెనో చూస్తున్నాం (ఇవే మేలులు ఉపకారాలు) మనము కూడా అట్టి ప్రేమ కలిగి దేవుని ఉద్దేశ్యమును ఆయన ముందుగా సిద్ధపరచిన దానిని జరిగించుచూ పొందుకొనవారమై వుండాలి. ఈ కార్యములలో ప్రేమ వలనైన పని ఎలా వుందో గుర్తించాలి. మనము అక్షరమునకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చి అవసరములో ప్రేమపంచలేకపోతే దేవుని ఉద్దేశ్యం నెరవేర్చలేము, అప్పుడు ఆయన ప్రేమయమందు ప్రతిష్ఠించబడుట కోల్పోతాము.

మనము దేవుని ఆశీర్వాదాలు, ఔదార్యము ఒక విధవరాలికో లేక అవసరములో ఉన్నవారికో ఆయన నామం పేరిట జరిగించాలే కానీ, మన బడాయికి కాదు. ఈ రీతిగా చెప్పాలి “దేవుడు ఇది నాకియ్యమన్నాడు” అని చెప్పాలి. ఛాయ అయిన ధర్మశాస్త్రపు కార్యములు ఏవిధంగా తీసివేయబడినవో మనం చూసాము. కనీసం ధర్మశాస్త్రపు మాట కూడా నీడలో కనిపించదు. భవిష్యత్ క్రైస్తవులు ప్రభువు అనుకరణ మనం కల్గివుండాలి.

**ధర్మశాస్త్రపు సమర్పణ**

మత్తయి 5:17లో యేసుక్రస్తు ఇలా చెప్పెను.

ధర్మశాస్త్రముకైననూ ప్రవక్తల వచనములనైననూ కొట్టివేయవచ్చితినని తలంచవద్దు నెరవేర్చుటకే గాని కొట్టివేయ రాలేదననెను.

ఆయన అంటున్నాడు కనీసం మీరు తలంచను కూడా తలంచవద్దు. ధర్మశాస్త్రమునకు వేరుగా నేను ఏమియూ చేయను అని. కాబట్టి మనం అందరం దీనిని అర్థం చేసుకోవలయును. దేవుడు అప్పుడు నాతో ఈరీతిగా చెప్పెను “నా ధర్మశాస్త్రమంతయూ ఇప్పటికీ వీధిలో వున్నది” అన్నాడు అప్పుడు నేను వెనకకు వంగి” అది నిజము కాదు యేసే ఆఖరి బలి; మనము ఇక బలులు చెల్లించనవసరము లేదు అన్నాను వెంటనే ప్రభువు నన్ను కొనిపోయి

రోమా 12 : 1

కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవునికి వాత్సల్యమును బట్టి మిమ్మును బలిమాలుచున్నాను, ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

అప్పుడు నేను అర్థం చేసుకొని మనము కూడా మన జీవితములలో ధర్మశాస్త్రములో ఉన్నట్లుగా బలిగా అర్పించుకొనవలెనని అనుకొంటిని. పశువులను యజ్ఞముగా అర్పించుటలో ప్రేమలేదు దేవుడు సంతోషించలేదు.

హెబ్రీ 10 : 8

బలులు అర్పణలు పూర్ణహోమములు పాప పరిహారార్ధ బలులను నీవు కోరలేదనియు, అవి నీకిష్టమైనవి కావనియు పైన చెప్పిన తరువాత. అవి కేవలము ధర్మశాస్త్రము ప్రకారం అర్పింపబడినవి.

అపొస్తలుడైన పౌలు అంటున్నాడు దేవునికి సేవచేయుటకు కేవలము ఈ ఒక్క జీవితము మాత్రమే వుంది అని బాధపడుతున్నాడు. ప్రభువు పక్షంగా పనిచేయుచున్న ప్రేమగల హృదయం మనం చూస్తున్నాము. పౌలువలే మనం ఆత్మ సంబంధమైన బలులు అర్పించిన మనము కూడా ధర్మశాస్త్రమును నెరవేర్చువారమై యున్నాము. నేను వ్యక్తిగతంగా అలాగే జరిగించినచో నేను ధర్మశాస్త్రపు బలుల క్రిందకు వచ్చెదనా? కాదు నేను దానిని నేరవేర్చితిని. యేసు నీతిని నెరవేర్చుటకై ప్రేమతో దానిని జరిగించెను అలావగే మనము జరిగింపవలెను. మనము అలాకాక చేస్తువున్నామా మనము ఆయనలో ఆత్మీయముగా ఎదగము.

క్రైస్తవులు తమ్మును తాము ఈ ప్రశ్న వేసుకొనవలెను. ఒక వేళ యేసు క్రీస్తు ఈ భూమిపై భౌతికంగా జీవించే హక్కు కల్గి వుంటే, ఆయన ధర్మశాస్త్రము యొక్క నీతిని అనుసరించి నడిచేవాడా లేక అలా ఆలోచించేవాడా, నేను సంపూర్ణముగా ధర్మశాస్త్రమును, శాసనములను నెరవేర్చియున్నాను అన్నాడు. ఇక వాటిని అనుసరించి వాటిలో నడువవలసిన అవసరం లేదని చెప్పాడు, అవి అసంగతమైనవి.

అయినప్పటికి, వాస్తవానికి మనము దేవుని ధర్మశాస్త్రము యందు, శాసనములందు నడువవలయును, అలాగు ప్రభువు వలే మనము శత్రువైన సాతానును ఓడించగలము. ధర్మశాస్త్రమును మీరుట పాపము చేసినట్టే.

1యోహాను 3:4– పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞ అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము.

పాపము చేయుట ద్వారా శత్రువును లోనికి జొరబడనిచ్చుచున్నాము! యేసయ్య అన్నాడు నేనే మార్గమును, సత్యమును.. ఆయన కార్యాల ద్వారా ఈ లోకములో మనకు ఆయన మార్గము



చూపించలా? మనము సీయోనుకు వెళ్ళుట ద్వారా సాతానుడు, వాని సమూహము ఓడిపోయినవారై సీయోను కొండ దర్శనములో మనకు కనిపించలా? అపొస్తలుడైన పౌలు క్రైస్తవుల ఉద్దేశ్యాలకు వ్యతిరేకంగా ఇలా అంటున్నాము మనము ధర్మశాస్త్రము వలన జరిగించిన కార్యముల ద్వారా ఏమియూ పొందలేము కేవలము విశ్వాసము ద్వారా మాత్రమే మనము ధర్మశాస్త్రమును ఓట్టిదిగా ఏమియూ లేనిదానిగా చేయుచున్నాము.

రోమా 3 : 31 విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును నిరర్ధకము చేయుచున్నావామా? అట్లనరాదు; ధర్మశాస్త్రమును స్థిరపరచుచున్నాము.

నేను యూదుల ధర్మశాస్త్రములోనికి దాని మూలాలలోనికి వెళ్ళి మాట్లాడుట లేదు. నేను కేవలము దేవుని వాక్యములో కొనసాగటం గురించి మాట్లాడుతున్నాను, దానిలో అనగా ధర్మశాస్త్రములో మరియు ఆయన శాసనములలో ఉన్న అర్థము చొప్పున కొనసాగవలెనని నాతాత్పర్యము. ఈ రీతిగా మనము కొనసాగుతూ మన ద్వారా ఆయన కిష్టమైన కార్యములు జరిగించునట్లు పరిశుద్ధాత్ముడు అన్ని విషయములను బయల్పర్చును గాక.

ధర్మశాస్త్రము దేనిని చేయజాలకపోయెను

యేసు ధర్మశాస్త్రమును నెరవేర్చుటకు వచ్చెను, న్యాయముగా ఆయన సింహాసనమును గూర్చి, రాజ్యమును గూర్చి మనము ఎలా ఆయన ద్వారా దానిని చేరుకోవాలి నిత్యజీవం ఎలా పొందాలి అని చెప్పెను. ధర్మశాస్త్రము దేనిని చేయజాలకపోయెనో దేవుడు (క్రీస్తు) దానిని చేసెను. ఆయన సిలువ కార్యము ద్వారా సిలువలో ఆయన చెల్లించిన మూల్యము ద్వారా నిత్య వాగ్దానము మనము పొందునట్లు ఆయన సిలువలో మరణించెను. ఆ నిబంధన క్రొత్తగా రూపుదిద్దుకున్నది, అది ‘నూతన నిబంధనగా” చేయబడినది దానిలో ఇప్పుడు క్రీస్తునందు విశ్వాసముంచినవారు ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్టి కృప చేర్చబడెను. పాతనిబంధనలో ఎలాగైతే యెద్దను, కోడెలను, పసువులను బలిగా అర్పించుచుందురో ఆస్థానములోనికి సజీవమైన బలిపశువుగా క్రీస్తు మనకొరకు వచ్చెను, ఆయన మనలను ప్రేమద్వారా ప్రభువు నొద్దకు తెచ్చెను. లేఖనములు సెలవిచ్చునదేమనగా ఇది ఆయన మన యెడల కనుపరిచిన బాధ్యత :

రోమా 12 : 1

కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుచున్నాను ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

మనము ఇప్పుడు ఇక ఎన్నటికి మారని నిబంధనలో ఉన్నాము. అందులో సంశయము లేదు. భూమియొక్క చక్రము గూర్చి నాకు కల్గిన దర్శనములో ఈ ‘నిత్యనిబంధన’ చేయబడుటను మీకు చూపించాను!



యెషయా 24 : 5
లోకనివాసులు ధర్మశాస్త్రములను అతిక్రమించి యున్నారు, కట్టడను మార్చి నిత్యనిబంధనను మీరి యున్నారు. దాని నివాసుల చేత లోకము అపవిత్రమాయెను.
గుర్తుంచుకోండి, క్రైస్తవులుగా మన ఆశీర్వాదం, బహుమానం ఇందులో వున్నది దీనికి వేరుగా ఏమీలేదు! ఈ వాక్యభాగము మనకు కూడా వర్తించును.
యిర్మీయా 31 : 33
ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలువారితోనూ యూదావారితోను, చేయబోవు నిబంధన ఇదే. వారి మనస్సులో నా ధర్మవిధి వుంచెదను, వారి హృదయము మీద దాని వ్రాసెదను; యెహోవా వాక్కు ఇదే.
దేవుడు ఈరీతిగా కార్యము చేయుటకు ఆయన హృదయముతో కార్యము జరిగించెను!
కళంకమైనను, ముడుతయైననూ లేనిదిగా వధువు సంఘము ఆయన నీతిని ప్రేమపూర్వకంగా జరిగించుచూ, క్రీస్తు ప్రభువు వలే మనము కూడా ఆయన కొరకు ప్రాణము పెట్ట బద్ధులమైయున్నాము.

**సిద్ధాంతములను నమ్మినవారు వారు చేయునదంతయూ భవిష్యత్తులో చేయబోవుదానికి వ్యతిరేకమైనది!**

(10-7-2006)న దేవుడు నాకు అనుగ్రహించిన దర్శనములలో ఒకటైన సీయోను పర్వతమును గూర్చిన దర్శనములో బయల్పర్చినదేమనగా సిద్ధాంతకర్తలు వారు చెప్పేదంత చేసే దానికి వ్యతిరేకముగా వుంటుంది. ఇది పరిశుద్ధాత్ముడు నాకు తెలియజేసి ఇలాంటి కొరుకు పుండు వంటి వ్యాధి భారినపడినవారైన సిద్ధాంత కర్తలను గూర్చి ఆయన మనస్సు కలిగిన వారమై ప్రార్థించవలసినవారముగా వున్నాము. ఇది ప్రభువు తెలియజేసినదానికి అనుకూలంగా వుంది. "ధర్మశాస్త్రము మరియు స్వస్థత కలిసియున్నవని నీవు వినలేదా? దేవుడు వీటిని కలిపే అనుగ్రహించెను స్వస్థత, నీతి కలిసేయున్నవి, మనము ప్రభువు వలే తప్పనిసరిగా ఈ మాదిరిని కలిగియుండుము. ఈ సీనాయి పర్వతమును గూర్చిన దర్శనములో ప్రాధమికముగా ఏ మాత్రం తేడా లేకుండా దేవుడు ఏదైతే చేయమని చెప్పాడో దానికి వ్యతిరేకముగా చేయుట చూచితిని. స్వస్థత పొందునట్లు మనము ఒక వ్యక్తిని దేవుని వాగ్దానములోనికి నడిపించాల్సి వుంది. అప్పుడు మనము వారిలో వున్న కొరుకు పుండు అను రోగమును తీసివేయవచ్చు.
కొన్ని సంవత్సరముల క్రితం ప్రభువు నాతో నిబంధన గురించి మాట్లాడటం బోధించడం ప్రారంభించిన దగ్గర నుండి, నేను ప్రభువుతో నూతన నిబంధన గురించి ఇది నిజంగా నిత్య రక్షణ కాదా ప్రభువా అంటిని, నన్ను ఆ పాతనిబంధనలో నుండి నూతన నిబంధనలోనికి నడిపి నేను దాని ప్రకారం జరిగించునట్లు చేసెను. పాతది గతించెను. సమస్తము క్రొత్తవాయెను. సర్వలోకము ఆయన నియమముల ప్రకారము జరుగునట్లు నిత్యము నిల్పెను. నేను మీతో ఇంతకు మునుపే చెప్పితిని. అది వాక్యానుసారముగా ధర్మశాస్త్రములోని బలులన్నియూ ఇంకా ఎలాంటి ప్రభావమును ఇచ్చుచున్నవో అని. ఈ గతించిన ముందివ్వబడిన వాగ్దానములను మనము దేవుడు ఎలా తెలియపర్చాడో చూద్దాం.
ఆది 9 : 11
నేను మీతో నా నిబంధన స్థిరపరచచుదును; సమస్తశరీరులు ప్రవాహజలముల వలన ఇకను లయపర్చబడరు; భూమిని నాశనము చేయుటకు ఇకను ప్రవాహ జలము కలుగదని పలికెను. మరియు దేవుడు నాకును మీకును నాతో కూడ న్ను సమస్త జీవరాసులకును మధ్య నేను తరతరములకు ఏర్పరచుచున్న నిబంధనకు గురుతు ఇదే. మేఘములో నా ధనస్సును ఉంచితిని; అది నాకునూ భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును. భూమిపైకి నేను మేఘమును రప్పించునప్పుడు ఆ ధనస్సు మేఘములో కనబడును. అప్పుడు నాకునూ మీకును సమస్త జీవరాశులకును మధ్య నున్న నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును గనుక సమస్త శరీరులను నాశనము చేయుటకు అలాగు ప్రవాహముగా నీళ్ళురావు. ఆ ధనస్సు మేఘములో నుండును నేను దానిచూచి దేవునికిని భూమిమీదనున్న సమస్త శరీరులలో ప్రాణము గల ప్రతిదానికిని మధ్యనున్న నిత్యనిబంధనను జ్ఞాపకము చేసికొందుననెను. మరియు దేవుడు నాకునూ భూమి మీదనున్న సమస్త శరీరులకును మధ్య నేను స్థిరపరచిన నిబంధనకు గురుతు ఇదే అని నోవాహుతో చెప్పెను.
అది ఇప్పటికి నెరవేరుచున్నది. అది తీసివేయబడలేదు. మనము ఈ దినములలో కూడా ఇంద్ర ధనస్సును మేఘములలో చూస్తున్నాము. ఈ నిబంధన దాని ఫలితాలు అన్ని భూ చక్రములో నివే. సీయోను దర్శనములోని విగ్రహముల వలే ఇవి వ్రాయబడెను. దేవుని ధర్మశాస్త్రము దాని ఫలితాలు అన్ని కూడా సీయోనులో వ్రాయబడినవి.
జ్ఞాపకముంచుకొనుండి నేను మాట్లాడుచున్నది క్రీస్తు ప్రభువు వలే నీతిగా నడుచుకుంటూ ధర్మశాస్త్రమును ప్రేమతో నెరవేర్చుటను గూర్చి పరిశుద్ధాత్మ చేత నడిపించబడవలెను. అంతే కానీ యూదులు చేసినట్లు కాదు వారు అక్షరమును బట్టి నడిచిరి. క్రీస్తు ప్రభువును మనం గమనించినట్లయితే ఆయన కార్యములన్నియూ దేవుని ప్రేమతో ప్రతిష్ఠించబడనవిగా ధర్మశాస్త్రమంతయూ నెరవేర్చెను. మనలను కూడా దేవుని కుమారులుగా ప్రతిష్ఠించెను మనము ఎలా ఆయన వలే ప్రతిష్ఠితులముగా దేవుని కుమారులముగా వుండవలెను? క్రీస్తు ప్రభువు ప్రాణమును తండ్రికొరకు అలాగే మనకొరకు పెట్టెను! ఈ దినాలలో సిద్ధాంతవాదులు, అద్భుతాలు ఆశ్చర్యాలు జరిగించువారు దేవుడు మాకొరకు ఏమి చేసాడు? అని అనుకుంటే ఇది క్రీస్తు చేసిన ప్రతి పనికి వ్యతిరేఖమే! మార్పు చెందుట అనేది చాలా పెద్ద విషయము. దేవుడు మనలను కొన్ని సంవత్సరములుగా తప్పుడు విషయముల నుండి పద్దతుల నుండి మార్పు దిశగా నడిపిస్తూవున్నాడు! నీవు చెందిన మార్పు నిన్ను దేవుని ఎదుట నిలుచునట్లు చేయునా?
వ్యతిరిక్తత అనే దానికి ఒక నిఘంటువు అర్థము ఈ రీతిగా వుండెను. గొప్ప వ్యత్యాసమున్నది; పరిగణకు తీసుకోనిది; సందిగ్ధత కలహించు విరోదము అని (1913 వెబ్‌స్టర్ నిఘంటువు తెల్పుచున్నది).
ఇది కళంకమైననూ, ముడతైననూ లేని వధువు ఆయనతో ఈ భూమిపై ప్రత్యక్షమయ్యే సమయము. రైలుబండిని గూర్చిన దర్శనములో మనం దానిని గమనించాము. ఆ సందర్భములో మన పనులన్నియూ ఆపివేయబడినట్లు, సిద్ధాంతకర్తలు, వ్యతిరేకులు అందరూ దేవుడు సెలవిచ్చిన మాట ప్రకారం చేయలేక సందిగ్ధములో వున్నారు కదా?
యిర్మీయా 31 : 33
ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలువారితోనూ యూదావారితోను, చేయబోవు నిబంధన

ఇదే. వారి మనస్సులో నా ధర్మవిధి వుంచెదను, వారి హృదయము మీద దాని వ్రాసెదను; యెహోవా వాక్కు ఇదే.

చాలామంది విశ్వాసులు, సంఘపెద్దలు, దేవుని ఉద్దేశ్యపూర్వకమైన ధర్మశాస్త్రమును ఆజ్ఞలను వారి హృదయాలలో వ్యతిరేకించువారుగా వున్నారు. వీరిని గూర్చి దేవుడు

యోహెజ్కేలు 33:15 లో

కుదువ సొమ్మును మరల అప్పగించుచు, తాను దొంగిలిన దానిని మరల ఇచ్చివేసి పాపము జరిగింపకయుండి “జీవాధారములగు కట్టడలను అనుసరించిన యెడల అతడు మరణము నొందక అవస్యముగా బ్రదుకును.




ఈ రెండు దేవుని నియమములు పోల్చి చూస్తే “మనము జీవము పొందునట్లు” మరియు దేవుని అదృశ్య ప్రణాళికలు అర్థం చేసుకొనుటకును అనే సంగతిని గ్రహించగలవారమైయుండాలి. కొన్ని సంవత్సరముల క్రితం దేవుడు నాకు కృప, ప్రేమ, తీర్పు అనే అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఇవాటిని ఎలా ప్రదర్శించవలెనో నాకు బోధించెను.

రోమా 3:27లో మనం చూస్తే

కాబట్టి అతిశయ కారణమెక్కడ? అది కొట్టివేయబడెను. ఎట్టి న్యాయమును బట్టి కొట్టి వేయబడెను. క్రియాన్యాయమును బట్టియా? కాదు. విశ్వాస న్యాయమును బట్టియే.

కాబట్టి వారు విశ్వాస న్యాయమును బట్టి పనిచేసిరి, వారు క్రియాన్యాయమును బట్టి కాక ఇప్పుడు ప్రభువు వారి హృదయాలపై ఆయన ఆజ్ఞలు వ్రాయుట వల్ల విశ్వాసమును బట్టి మచ్చలేని పవిత్రమైన సంఘమును ఆయన కొరకు సిద్ధపర్చుకొనుచుండెను.

ఎఫెసీ 5 : 27

పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమ గల సంఘముగాను ఆయన తన యెదుట దానని నిలువబెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపర్చి, పరిశుద్ధ పర్చుటకై దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను.

సంఘము తప్పనిసరిగా కళంకము లేనిదిగా ప్రత్యక్షపర్చబడవలసి యుండెను. ఆమె తనంతట తాను దేవుని ధర్మశాస్త్రమును పాటించకయున్నట్లయితే, పవిత్రురాలుగా వుండలేదు గనుక యేసుక్రీస్తు వలే నీతిని జరిగించవలెను. యేసుప్రభువు చెప్పునదేమనగా జీవము పొందునట్లు ఇరుకు మార్గమున ప్రవేశించుడి. అందుకు ఇదే సరియైన సమయము మన ప్రభువు వలే ప్రేమ, చట్టములను జరిగించుదురు. ఇది సిద్ధాంత కర్తలు వారి విధానాన్ని ధర్మశాస్త్రము పట్ల వారికున్న వైకరిని మార్చుకుని దేవుని తట్టు తిరగవలసిన సమయము ఇది సంఘము సీయోను పర్వతము పైకి ఎక్కి వెళ్ళవలసిన సమయము.



**రానున్న పరిస్థితులలో సిద్ధాంతకర్తలు వారు నమ్మిన, సిద్ధాంతములలో జీవించక వారు నమ్మిన జాలిగల సిద్ధాంతముల నుండి తొలగిపోవుదురు.**

మత్తయి 24 : 37

నోవాహు దినములు ఎలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును అలాగే వుండును.




ఇది నాకు బయల్పర్చిన వెంటనే నేను ఒక్కసారిగా వాస్తవికతలోనికి వచ్చాను అదేమిటంటే దేవుడు తన ప్రజలకు ఇచ్చిన మొట్టమొదటి హెచ్చరిక. ఇది జీవస్మరణాల గుండా వెళ్ళు స్థితి. నాకు తెలుసు మేఘామృత దినము ఒక హెచ్చరికయైతే ఇది సిద్ధాంతములను నమ్మినవారికి రానున్న భవిష్యత్ కార్యములుల గురించిన హెచ్చరిక..

**అక్టోబరు 9, 2005**న నాకు కలిగిన దర్శనములో పెంపుడు జంతువులు ఒక గుంపుగా అవి నిటారుగా నిలబడి వస్తున్నట్లు నాకు కనిపించెను. అవి అన్నియూ అరుచుచూ రానున్న దాని నుండి దాగుకొనవలెనని ప్రయత్నించుచుండెను. ఒకటి మాత్రం కలిగి వున్నవి.

సుమారు ఒక సంవత్సరము తరువాత పరిశుద్ధాత్ముడు తెలియజేసినదేమనగా ఆ పెంపుడు జంతువులు మాత్రమే కాదు వారి యజమానులు కూడా వారు నమ్ముకుని కొనసాగుచున్న జాలిగల సిద్ధాంతములను పెట్టుకుని వ్రేలాడుతున్నారు.

**రానున్నది ఏమిటి?**

**డిశంబరు 9, 2006** నాకు కలిగిన దర్శనములో నేను ఒక భవన సముదాయము మధ్యకు కొనిపోబడితిని, అవి ఇశ్రాయేలీయుల రాళ్లు. అక్కడ నుండి బయటకు రావటానికి చాలా సులువుగా రావచ్చు ఆ ఇండ్లు చుట్టూ ఏమీ గోడలేదు అప్పుడు నాకు బంధువు. నేను ఇది వరకెన్నడూ అతనిని ఆ స్థలమందు చూడలేదు. ఆ భవన సముదాయము మధ్య మూడు కోణములు ఆకారముతో ఒక బల్ల వున్నది, దానికి ఒక తలుపు ఉన్నది అది చాలా ఎత్తుగా వున్నది. ఆ యవ్వనస్థుడు ఆ తలుపు తెరచెను. అందు ఒక తివాచీ పరచబడి వుంది. నా



బంధువైన ఆ యౌవనస్థుడు నన్ను అందులో కూర్చుండబెట్టి తలుపు వేసెను. అప్పుడు నేను వెనుకతట్టు వస్త్రము నల్లవిని కప్పబడి వున్న అతనిని చూచితిని అది చాలా వేడిగా నున్న ప్రదేశము మరియు కాంతివంతంగా వుండి వేడిమితో నున్న సూర్యుడు లోపల నాతో కూర్చుండిన అతని స్థితి ఎంతో ఎత్తుగా వుంది కారణం మేము ఎక్కిన ఆ త్రిభుజాకృతి బల్ల అంత ఎత్తుగా వుంది.

కొన్ని దినములు గడచిన తరువాత నేను ఆ భవనంలో నుండి బయటకు తేబడ్డాను నేను ఏమి చేయవలసిన అవసరమున్నదో, అది ఆ యౌవనస్థుడు రూమ్‌లోకి రాగానే నేను బయటకు వెళ్ళితిని. అతడు ఆ గదిలో వుండి దగ్గుతూ సప్పరిస్తూ నన్ను వెంబడిస్తూ వున్నాడు, గమనిస్తూ వున్నాడు.

యేసుక్రీస్తు తన శిష్యులతో మాట్లాడుతూ ప్రభువు తన శిష్యులతో తిరిగి మరలా రెండవసారి వచ్చు సమయములలో నోవాహు దినములలో మునుపు జరిగినట్లు మరలా జరుగును అని తెలియపర్చాడు.

మత్తయి 24 : 37

నోవాహు దినములు ఏలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును అలాగే ఉండును.

దీనిలో మనం ప్రభువు ఏమి చెప్తున్నాడో అర్థం చేసుకొనవలెను ఆయన మరలా తప్పక తిరిగి వస్తాను అది నోవాహు దినములలో జరిగిన సంభవములు జరుగు కాలము వంటిది. ఈ రకముగా దేవుడు లేని తనము అనేది ఆయన రాకడలో చోటు చేసుకుంటుంది. ఆ సమయములో సిద్ధాంతములను నమ్మిన విశ్వాసులను పరిశుద్ధాత్ముడు అనే నీటి కొరత వారికి తటస్థించును అప్పుడు వారు నీరు లేనివారై యుందురు.




దేవుడు నాతో ఏమి చెప్పాడంటే ఈ ప్రజలకు వధువుగా సిద్ధపడు విధానం గురించి వారి కన్నులు తెరచునట్లు సెలవియ్యమనెను! ఇది మనలను ప్రభువులో నిలిచియున్నవారమై ప్రభువు వాగ్దానము కొరకు కనిపెట్టుకుని రాకడకై నిరీక్షించెడి వారుగా వుందుము. మనము వధువుగా సిద్ధపర్చబడిన వస్త్రము ధరించుటకు ముందు మనలో ఉన్న ప్రతిమచ్చ, డాగు, కళంకము తొలగిపోవాలి, అది ఒక వస్త్రము.

**ఆనందహేల**

ఇది 1997లో వేయబడిన గొప్ప కేకా?

సుమారు మూడువేల సంవత్సరములకు పూర్వం. యూదుల ప్రవక్త ఈ ప్రవచనమును చెప్పాడు యేసుక్రీస్తు సిలువలో వ్రేలాడదీయబడుట, ఆ తదుపరి ఆయన వాగ్ధానము చేయబడిన మెస్సయ్యగా వచ్చుట ప్రవచించెను.

ఈ గొప్ప శబ్ధము రాకడను సృవించుచుంటే ఇది యెరుషలేములో మార్చి నెల 22న 1997 సంవత్సరము జరిగిపోయింది అని చెప్పబడింది. ఖచ్చితమైన తారీఖు ఈ కథకు అంత అవసరం లేదు కానీ ఖచ్చితంగా మనం దీని గురించి తెలుసుకోవాలి. హెబ్రీభాషలో సంఖ్యకు విలువిచ్చి ఈ తారీఖు చెప్పడం జరిగెను, తరువాత ఇది మాటగా మారెను. హెబ్రీ పత్రికలు కూడా సంఖ్యా పరిగణలోనికి తెబడ్డవి.

మీరు ఆలోచించండి ఆ పదాలు ఏవో? నేను మీకు చెప్పకముందు రాకడను గూర్చిన వ్యాఖ్యానము మొట్టమొదట సిలువలో వ్రేలాడుటను గూర్చి తెలియజేయబడెను తదుపరి ఆయన రాకడను



తెలియజేసెను. ఆ పదాలు "నోవాహు దినములలో" అది వాస్తవము, ఆ దినమును గూర్చి హెబ్రీలో వ్రాయబడి వుంది. అది దేవుని వాక్యములో యెరుషలేము పైకి ఆకాశమేఘముల మీదుగా ఆయన రానైయున్నాడు పాదము మోపనైయున్నాడు.

**వేదనల ప్రారంభము – వస్తున్న విజయము ఒకే ఒక్క పర్వతశిఖరము పైకి**



బైబిల్ అంతటిలో మనం గమనిస్తే దేవుడు తన ప్రజలైనవారికి ఒక ప్రత్యేకమైన మార్గము సిద్ధపర్చెను (లేక) ఇరుకులో విశాలత కలుగజేసెను. దానికి ఒక ఉదాహరణ మనం చూద్దాం.

నిర్గమ 11:4-7

మోషే ఫరోతో ఇట్లనెను – యెహోవా సెలవిచ్చినదేమనగా మధ్య రాత్రి నేను ఐగుప్తులోనికి బయలు వెళ్ళెదను. అప్పుడు సింహాసనము మీద కూర్చున్న ఫరో తొలిపిల్ల మొదలుకుని తిరగలి విసరుదాని తొలిపిల్ల వరకు ఐగుప్తు దేశమందలి తొలిపిల్లలందరును చచ్చెదరు. జంతువులలోను తొలిపిల్లలన్నియు చచ్చును. అప్పుడు ఐగుప్తుదేశమంతట మహాఘోష పుట్టును. అట్టి ఘోష ఇంతకు మునుపు పుట్టలేదు అట్టిది ఇకమీదట పుట్టదు. యెహోవా ఐగుప్తీయులను ఇశ్రాయేలీయులను వేరుపరచునని మీకు తెలియబడునట్లు మనుష్యుల మీదగాని జంతువుల మీద గాని ఇశ్రాయేలీయులలో ఎవరిమీదనైననూ ఒక కుక్కయు తన నాలుక ఆడించదు. ప్రభువు తన బిడ్డలైన వారికి ఎలాంటి భద్రత దయచేసెనో చూడుడి.

మనం గమనిస్తే పై వచనాలలో దేవుని భవిష్యత్ జ్ఞానము కనిపిస్తుంది, ఆయన ప్రవక్త ద్వారా ఐగుప్తు తొలిసంతతిని ఎలా నిర్మూలము చేసెనో చూడండి, అలాగే ఆయన ప్రజలైన ఇశ్రాయేలీయులకు ఏమియూ సంభవించదు అని చెప్పెను తరువాత ప్రభువు తన ఉద్దేశ్యాన్ని బయల్పర్చెను. ఇదే రకమైన తేడా ప్రభువు లోకస్థులకును తన వధువు సంఘమునకు మధ్య రేపు భవిష్యత్‌లో కనుపరచనైయుండెను. తదుపరి ఆయన మహిమ పర్చబడును.

తదుపరి 12వ అధ్యాయములో దేవుడు ఇశ్రాయేలీయులకు కొన్ని సూచనలను, ఆజ్ఞలను ఇస్తున్నాడు నిర్దోషమైన గొఱ్ఱెపిల్లను వధించి దానిరక్తము ద్వార బంధముల పైకమ్మికి అడ్డ కమ్మేలకు పూసి, దాని మాంసమును మీరు భుజించుడి అని ప్రభువు వారితో అంటున్నాడు.

నిర్గమ 12 : 12,13

ఆ రాత్రి నేను ఐగుప్తు దేశమందు సంచరించి ఐగుప్తు దేశమందలి మనుష్యులలోనే గాని, జంతువులలోనే గాని తొలిసంతతి అంతయు హతము చేసి, ఐగుప్తు దేవతలకందరికిని తీర్పు తీర్చెదను; నేను యెహోవాను మీరున్న ఇండ్ల మీద ఆ రక్తము మీకు గురుతుగా ఉండును నేను ఆ రక్తమును చూచి మిమ్మును నశింపజేయక దాటిపోయెదను. నేను ఐగుప్తు దేశమును పాడుచేయుచుండగా మిమ్ము సంహరించుటకు 'తెగులు మీమీదికి' రాదు.

ఇది మనకు ఏమి తెలియజేస్తుందంటే ఇశ్రాయేలీయులతో ఏ ఒక్క కుటుంబమైన ఈమాట వినకపోతే ఐగుప్తు వారి వలే వారి మొదటి సంతతిని కోల్పోవుదురు కనుక అది వారి స్వయం కృతాపరాధమే కాని దేవునిది కాదు. ఇందుమూలము ఏమంటే ఇశ్రాయేలీయులు దేవునికి విధేయులై యుండుట. అలాగే ఈ చివరిదినాలలో వున్న మనకు ఆయన మార్గములో విధేయులై యుండుట నేర్చుకొందుము గాక.

ఫిబ్రవరి 25, 2007న పరిశుద్ధాత్ముడు రాత్రి పూట నాకు ఒక దర్శనము చూపించెను. ఈ

దృశ్యములో నేను పనిచేయుచున్న వ్యవసాయకుని పొలములోనే సిద్ధాంతములను నమ్మిన విశ్వాసులు కూడా పనిచేయుటకు పురమాఇంచబడెను. (వ్యవసాయకుడు, యజమాని (ప్రభువే) వారు కూడా ఆయన పనిచేయుటకు ప్రభువు ఒప్పుకొనెను. అలా జరుగుతూ వుండగా ఆ దృశ్యములో ఆఖరుకు వారు నా యొద్దకు వచ్చి యజమానుని మీద పిర్యాదు చేయుచున్నారు, ఏమన్నంటే ఆయన మీ మీద మండిపడుతున్నాడు, మేము ఆయన చెప్పినట్లు చేయము అంటున్నారు. వారు వారికి నచ్చిన రీతిగా ప్రభువు కార్యాలు జరిగించుటకు ఇష్టపడుతున్నారు.

నాకు వెంటనే ఆ దృశ్యములో నుండి బయటపడి ఒక కీర్తన నాకు తోచెను. ఆ పాటలో ప్రభువా మా హృదయము తీసుకో అనే అర్థము వచ్చును కనుక మనము తప్పనిసరి ఆయన మార్గములలో ప్రయాణము చేయునప్పుడు ఆయన మాట చొప్పున విధేయులమై ఆయనతో రానైయున్న వధువు సంఘముగా శ్రమల నుండి తప్పించబడు తన సొత్తుగా వుందుము గాక.



ది **3-4-2007**న నాకు కలిగిన మరియొక దర్శనములో కళంకము లేని వధువును నేను చూసాను ఆ వధువు రైలు సిద్ధపడి వెళ్లుచుండగా మార్గములో శ్రమలకు సాదృశ్యమైన మంచు అడ్డుపడెను అప్పుడు నాకు ఒక పాట గుర్తుకు వచ్చి నేను పెద్దగా విజయము ప్రాప్తించుచుండెను. పర్వత శిఖరముపైన అని పాడితిని వెంటనే అడ్డుగా వచ్చిన మంచచు వీడిపోయి మార్గము సులువాయెను ఇది సంఘము శ్రమల గుండా ప్రత్యేకపర్చబడి విత్తబడు విధానమును మనకు తెల్పుచున్నది.

ది **3-9-2007**న పరిశుద్ధాత్ముడు నాకు ఒక దర్శనము చూపించెను. ఇందులో భూగోళమును



అంతయూ మంచుచేత కప్పబడి యుండెను. వ్యాఖ్యానుసారంగా మంచు శ్రమలకు గుర్తు మార్కు 13:8లో జనము మీదికి జనమును రాజ్యము మీదికి రాజ్యమును లేచును. అక్కడక్కడ భూకంపములు కలుగును, కరువులు వచ్చును, ఇవే వేదనలకు ప్రారంభము.

యెషయా 8 : 22

భూమితట్టు తేరిచూడగా బాధలును అంధకారమును దుస్సహమైన వేదనయు కలుగును వారు గాడాంధకారములోనికి తోలివేయబడుదురు

యెషయా 22 : 5

దర్శనపు లోయలో సైన్యములకధిపతియు ప్రభువునగు యెహోవ అల్లరి దినమొకటి నియమించి యున్నాడు. ఓటమి త్రొక్కుడు, కలవరము ఆయన కలుగజేయును ఆయన ప్రాకారములను పడగొట్టగా కొండవైపు ధ్వని వినబడును.





ఇది మచ్చయైననూ, ముడుతయైనను లేని తన వధువు సంఘ రైలుబండి దర్శనమునకు చెందినది.

నహూము 1 : 7

యెహోవ ఉత్తముడు శ్రమదినమందు ఆయన ఆశ్రయ దుర్గము, తనయందు నమ్మిక యుంచువారిని ఆయన యెరుగును.

జెఫన్య 1 : 15

ఆ దినము ఉగ్రత దినము శ్రమయు ఉపద్రవమును మహానాశనమును కమ్ము దినము, అంధకారమును గాడాంధకారమును కమ్ముదినము, మేఘములను గాఢాంధకారమును కమ్ముదినము

ప్రకటన 14:1లో

ఇదిగో నేను చూడగా ఆ గొఱ్ఱెపిల్ల సీయోను పర్వతము మీద నిలువబడియుండెను (ఇది తీర్పును సూచించుచున్నది)

నిర్గమ 12 : 12

ఆ రాత్రి నేను ఐగుప్తు దేశమును సంచరించి మనుష్యులలోనే గాని పసువులలోనే గాని తొలి సంతతి అంతయు హతము చేసి ఐగుప్తు దేవతల కందరికిని తీర్పు తీర్చెదను. నేను ప్రభువనగు యెహోవాను.

మార్కు 13 : 7- మీరు యుద్ధములను గూర్చియు యుద్ధ సమాచారములను గూర్చియు వినునప్పుడు కలవరపడకుడి ఇవి జరుగవలసియున్నవి గాని అంతము వెంటనే రాదు.

ఆమేన్

**శుద్ధి చేయబడి మంచి ఇష్టవంతమైన రుచిగలది- ఖచ్చితమైనదిగా ముందుగానే సిద్ధపరచ్చుట- భద్రత లేని స్థితి**



ఈ విషయమును గ్రహించుటకు ఐదు రక్షణకరమైన భద్రతను సూచించు చిత్రములు కలవు అవి దేవుడు తన ప్రజలైన వారికి తెలియపర్చినవి.

**మొదటి దృశ్యము**

**ఆగస్టు 18, 1999**లో నాకు కలిగిన దర్శనములో ఒక ప్రాముఖ్యమైన ద్వీపము పొడవైన చెట్లతో వుండెను. అది ఎంతో పెద్ద నీటిలో నుండి పైకి వచ్చినట్లు కనబడెను. దానికి చుట్టూ ఏమీ ఇతర ద్వీపములు లేవు. శత్రువులు ఎవరూ దానిపై దాడి చేయలేరు నాకు తెలుసు. ఆ ద్వీపములో ఖాళీ గవ్వలు ఏవీ లేవు. ఏ విధమైన చిన్న సమస్య కూడా రాదు. అందుకు కారణం అతడు ప్రత్యేకించి గురి సూచిన విషయము అది ఆయన తీర్పు దినములలో ఆయన మార్గములో నీతిగా, నమ్మకముగా నడిచినవారిని భద్రపరచి వారిని మరగుపర్చును.

జఫన్యా 2 : 1-3

సిగ్గుమాలిన జనులారా, కూడి రండి, పొట్టుగాలికి ఎగురునట్లు సమరయు గతించుచున్నది.

విధి నిర్ణయము కాకమునుపే యెహోవా కోపాగ్ని మీమీదికి రాక మునుపే మిమ్మును శిక్షించుటకై యెహోవా ఉగ్రత దినము రాకమునుపే కూడి రండి. దేశములో సాత్వికులై ఆయన న్యాయముల ననుసరించు సమస్త దీనులారా, యెహోవాను వెదకుడి, వెదకి వినయము గలవారై నీతిని అనుసరించిన యెడల ఒకవేళ ఆయన ఉగ్రత దినమున మీరు దాచబడుదురు.

నీతిని అనుసరించుట వినయముగా ప్రవర్తించుట అనేది జెఫన్యాలో మనం నేర్చుకుంటున్నాము ఇది ఆయన మనస్సు కలిగియుండుడి అనే దానిలోవున్నది.



కీర్తనల గ్రంథములో దీనికి ఒక చక్కని చిత్ర దృశ్యమున్నది.

కీర్తన 50 : 2-5

సంపూర్ణ సౌందర్యము గల సీయోనులో నుండి దేవుడు ప్రకాశించుచున్నాడు. మన దేవుడు వేంచేయుచున్నాడు. ఆయన మౌనముగా నుండడు. ఆయన ముందర అగ్ని మండుచున్నది, ఆయన చుట్టు ప్రచండ వాయువు విసరుచున్నది. ఆయన తన ప్రజలకు న్యాయము తీర్చుటకై భల్యర్పణ చేత నాతో నిబంధన చేసికొనిన నా భక్తులను నా యొద్దకు సమకూర్చుడని, మీది ఆకాశమును భూమిని పిలుచుచున్నాడు.

**రెండవ దృశ్యము**



ఈ రెండవ దృశ్యములో దేవుడు నన్ను ఈ రీతిగా అడుగుచున్నాడు సాతానుడు నీ జీవితములో పని చేయలేకపోతే నీవు ఎలాంటి జీవితం జీవిస్తావు?

ఇది పరిశుద్ధాత్ముడు ద్వారా ఇవ్వబడిన మొదటి భద్రతను గూర్చిన దృశ్యము నాకు. సాతానుడు తన అనుచరులు సిద్ధపడిన దేవుని సైనికునికి వ్యతిరేకముగా వారి ఆయుధమును ఎత్తలేరు, ఈ దృశ్యము చాలా సినిమాలలో భద్రతకు సంబంధించిన విభాగాలు తెలియజేస్తు వుంటవి. గమనించవలసిన విషయమేమంటే మంచి నేర్పరియైన సైనికుడు ఏవిధమైన ఆయుధము చేత పట్టి అతనిని రక్షించుకొనుటకు వాడలేదు.

ఈ దృశ్యములో సైనికుడు నాతో చెప్తున్నదేమంటే అతడు చేయుచున్నది నేను ఇదివరకే చేసాను కానీ నేను అతనిని నమ్మవలసిన అవసరం లేదు.



**మూడవ దృశ్యము**

తరువాత చిత్రములో దృశ్యము యేసుపొందిన భద్రతను తలపించెను. ఆయన అనేకమంది జనసమూహము మధ్యన మరణమునకు అప్పగింపబడెను, కొనిపోబడెను ఈ దృశ్యములో నేను మనుపే చెప్పినట్లు నేను అదే భద్రత



పొందియున్నాను. "నీవు ధర్మశాస్త్రమును, వాగ్దానమును అనుసరించి నడిచిన యెడల ఆత్మ సంబంధమైన విషయాలు ఆత్మద్వారా కొనసాగిస్తావు.

దేవడు తన ధనాగారమును, సొత్తును కాపాడును.

నిర్గమ 19 : 5లో మనం చూస్తే

కాగా మీరు నామాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచిన యెడల మీరు సమస్త దేశజనములలో నాకు స్వకీయ సంపాద్యముగా వుందురు.



మనము కూడా శ్రద్ధగా విని అనుసరించి నడువవలెను.

**నాలుగవ దృశ్యము**

ఈ దర్శనము నాకు ఆగస్టు 31, 2006న ఇవ్వబడెను. దీనిలో ఒక శత్రువు తన సైన్యము ప్రతి ఒక్కరి చుట్టూ చుట్టుముట్టి వుండెను. అయిననూ వారు మాతట్టు ఏవిధమైన ఆయుధము ఎత్తలేదు. ఎవరు ఆ దళములో వున్నారు. ఈ చిత్రము మొదటి మూడు దృశ్యములను ఇచ్చిన పరిశుద్ధాత్మునికి అనుసంధానముగా వున్నది. దేవుడు మనలను పూర్తి భద్రత గల స్థలమునకు రమ్మంటున్నాడు. ఈ దృశ్యములన్ని మనకు హెచ్చరిక చేయునది అదియే.

**ఐదవ దృశ్యము**



ఈ దృశ్యము ముందే మీరు సీయెను పర్వత దర్శనములో గమనించారు. అది డిశంబరు 9, 2006న సిద్ధాతములను నమ్మిన విశ్వాసుల నుండి వచ్చు ఫలితం ఏమిటి దాని ద్వారా వారు జీవించరు. అనే దానిలో మనం చూసాము.

ఒక యౌవనస్థుడు నన్ను చంపవలెనని తలంచియుండగా అతను కనీసం తన చేతినైననూ నా మీద నా నోటితోనైనా తప్పు మాట్లాడించి నాపై నేరము మోపవలెనని తలంచగా! అది వ్యర్థమాయెను.

ఎన్నో ఏళ్ళ తరబడి దేవుడు మనకు భద్రత కలుగజేయుచున్నాడు. ఆయన అనేక చిత్రముల ద్వారా దర్శనముల ద్వారా మనకు తెలియజేయుచున్నాడు. దేవుడు ఎవరైతే పరిశుద్ధపరచ్చబడి ఆయన వారగుదురో వారికి నిత్యభద్రతనిస్తాడు.

కీర్తనలు 50 : 2

పరిపూర్ణ సౌందర్య సీయోనులో నుండి దేవుడు ప్రకాశించుచున్నాడు. మనము అచ్చటికి చేరుదుము గాక. ఆమేన్.